

# ఒంటరి పూవు

ఒకో వయసు. ఒకో అందం పూపి సలప విప్పావు. సరిగ్గా నేనప్పుడు అదే వం సులో వున్నాము. ఆడ, మగ శరీరాల తేడాం కాని, వాటి పరస్పర స్పందన ఇంకా అనుభ ంలోకి రాని వయసు.

కాలేజీలో అరుణ కనిపించిన ండల్లా అనేక వేల భావాలు అల్లీబిల్లీగా ఒ సారి మనసులో కదిలివచ్చేయ్యేది. దేనికీ స్పష్ట తుండేదికాదు. మా ఇద్దరిదీ ఒకే క్లా కాక పోటంవల్లం కాలేజీకి వచ్చేటప్పుడో. వెళ్ళే టప్పుడో తప్ప సాధారణంగా కనపడే కాదు. కావాలంటే, తనని చూడాలనే చాలా మ దుగా కాలేజీకి వెళ్ళేవాణ్ణి.

కాలేజీ గేటులోకి అరుణ అడుగు పెట్టిం దగ్గర్నించి, తను కనుమరుగయ్యే కూ. చాలా జాగ్రత్తగా చూసుకునేవాణ్ణి. అ ంగా వుండటమేకాదు. అందంగా నడిచేది. గిలిన అందరాడపిల్లల్లా సిగ్గుతో తల భూ ంలోకి దించేసుకునో, ఒళ్ళంతా తిప్పుకునో త్చేది కాదు. మా కాలేజీ గేటు దగ్గర్నించి, ంగ్ వరకు దారుగా నాగమల్లి, గానుగ చెట్లు దేవి. వాటి నీడలు దాటుతూ, చెట్టు కొమ్మల్ని వదిలీ వదలకుండా వున్నట్టున్న పూలని స్తూ నడిచేది. అరుణ చూపుల్ని చాలాసా దగ్గ ర్నించి చూశాను. పైనుంచి ఆ పూ ప్పుడు రాల్తాయా. ఎప్పుడు వాటిని చూపుల్తో పట్టు కుందామా అన్నట్టుండేవి. ప్రకృతిలా ంతో కేర్‌ఫ్రీగా వున్నట్టుండేది అరుణ తీరు.

అరుణని చూట్టంలో, నాలో కలుగ ున్న ఫీలింగ్ ఏమిటో స్పష్టం చేసుకోవాలని న్నో సార్లు ప్రయత్నించాను. ఏనాడూ స్ప ంగా అర్థంకాలేదు. అంతవరకూ అనుభవంల లేని ఎన్నో ఆకాశాలు. సముద్రాలు విశ ంగా నాలో నిద్రపోతున్నట్టు, అరుణని చూ గానే అవి కొద్దిగా కదులుతున్నట్టు....మనసు ఏవో కొత్త నడకల్ని తడబడుతూ నేర్చు ంటు న్నట్టూ వుండేది. ఆ వయస్సుకి అం న్నా ఎక్కువగా అర్థం కాలేదు.

మూడేళ్ల కాలేజీ జీవితం అరుణని లా మూగగా చూట్టంతోనే సరిపోయింది. ఖరి సంవత్సరంలో మటుకు కొద్దిగా అప్పుడ ప్పుడు మాట్లాడుకునే చనువేర్పడింది.

చాలాసార్లు ఏమిటేమిటో మాట్లాడాలను కున్న ఊహలన్నీ గొంతువరకో, కళ్ళచివరి వరకో వచ్చి ఆగిపోయేవి.

పూలని చూట్టమే తప్ప, కోసుకోటం ఎరగని పసిపాపలా వుండేది నా స్థితి.... ఎక్కడో ఆకాశంలో అందంగా కనిపించే నక్షత్రం అరుణ నాకప్పుడు....అందుకనే ప్రయత్నం చేయటం తెలియని రోజులవి నాకు.

కానీ అప్పుడప్పుడు అనిపించేది నాకు. జీవితమంతా అరుణ అందంగా, హుందాగా పెద్ద మేడల్లో, కార్లల్లో గడుపుతుందని.... అలా గడిపే అదృష్టవంతురాలని.

నిజానికి అరుణ పెద్ద అయినింటి వాళ్ళ పిల్లేంకాదు. మా కుటుంబం కన్నా ఆర్థికంగా యింకా కొంచెం క్రిందవున్నవాళ్ళ అమ్మాయే. కానీ నా భావన అలా వుండేది.

ఆ రోజుల్ని, ఆ వయసుని, ఆ భావాల్ని దాటుకుని వచ్చిన పదేళ్ళ తరువాత యీ రోజు అనుకోకుండా అరుణ కనిపించటం, నా గాను గెద్దు బతుకులో ఓ ఛేంజి. ఓ థ్రిల్.

మనిషి అప్పట్లాగే వుంది. కొంచెం లావైంది. పోతే మాట మారింది. తన నవ్వు మారింది. చూపులెలా వున్నాయో చూట్టం కుదరలేదు. గాగుల్స్ అడ్డమొచ్చాయి.

ఆ రోజుల్లో నేనూహించినట్టు కార్లో రాలేదు. అరుణ కూడా నాలాగే నడిచొచ్చింది బస్ స్టాప్‌కి. గుర్తుపట్టగానే తనే ముందు పలకరించింది ''నువ్వా'' అని.

అంతకుముందెప్పుడూ అరుణ నన్ను 'నువ్వు' అన్నది లేదు. ఈ తబ్బిబ్బులన్నిటి ల్లోంచి నేను తేరుకోటానికి నాలుగైదు క్షణాలు పట్టింది.

''ఇక్కడే వుంటున్నావా? ఏం చేస్తున్నావు. అసలు నన్ను గుర్తుపట్టావా?'' అంది.


మొదటి రెండు ప్రశ్నలకి సమాధానం చెప్పగలిగాను. కానీ మూడో ప్రశ్నకి ఏం చెప్పను?

''నువ్వూ ఇక్కడే వుంటున్నావా.'' అనడిగాను. నా గొంతు నార్మల్‌గా లేదు. నాకా విషయం తెలుస్తోంది.

''అవును. థామ్సన్ అండ్ కో లో పని చేస్తున్నాను. ఎడ్రసిస్తా. రేపు సాయంత్రం ఇంట్లోనే వుంటా నువ్వొస్తానంటే.'' అని హేండ్‌బాగ్ తీసి చిన్న కాయితంమీద ఎడ్రస్ రాసిచ్చింది.

పదేళ్ళుగా ఒకళ్ళకొకళ్ళు కనిపించని జీవితం. అడగటానికి ఎన్నో ప్రశ్నలున్నాయి.

వి. రాజారామమోహనరావు




కానీ ఏదీ అడగలేకపోయాను. తన బస్ రావటం, మర్నాడు రమ్మనమని మరోసారి చెప్పి అరుణ వెళ్ళిపోటం జరిగిపోయాయి.

అంతవరకూ నా పక్కనుండి ఏ మాటా మాట్లాడని రామారావు "ఈవిడ నీకూడా తెలుసేమిటి?" అన్నాడు.

ఏమిటో అర్థం కాలేదు. 'అంటే' అన్నాను.

"మా వీధిలోనే వుంటుంది. అంత మంచి పేరు లేదులే." అన్నాడు.

ఇంక రామారావుతో అరుణని గురించి మాట్లాట్టం ఇష్టంలేక కావాలనే మాట మార్చాను. రామారావు అన్న ఆ ఒక్క మాట రాత్రంతా నాకు గుర్తొస్తూనే వుంటుంది. ఎంత గుమాస్తా బతుకుతోటి, ఇబ్బందుల్తోటి, చిరాకుల్తోటి నలుగుతూన్నా, నా మనసు రేపు సాయంత్రం అరుణని చూసేవరకు ఆతృత పడుతూనే వుంటుందని నాకు తెలుసు.

* * *

తీరా నే వెళ్ళేటప్పటికి అరుణ ఇంట్లో ఉంటుందో, ఉండదో నాకు తెలియని వాళ్ళెవరేనా వుంటారేమో అన్న అనుమానంతోటే ఆ వీధిలోకి అడుగుపెట్టాను. ఎడ్రసుతో పాటు ఇంటి గుర్తులు కూడా అరుణ చెప్పటం వల్ల ఆ ఇంటిని తేలిగ్గానే గుర్తుపట్టాను. తనూ అప్పుడే వచ్చినట్టుంది. తలుపు తీస్తోంది. నేనొచ్చిన అలికిడికి వెనక్కి తిరిగి చూసింది.

"రా!" అంది కొద్దిగా నవ్వుతూ.

ఇల్లు చిన్నదిలాగే కనపడింది. ముందు గది. దాని వెనగ్గా మరో చిన్న గది. ముందు గదికి ఎటాచ్ చేసి బాత్‌రూమ్.

కుర్చీ చూపిస్తే కూచున్నాను. ఓ మంచం బట్టల స్టాండ్, టేబిల్, కింద ఓ పక్కగా పెట్టి.

"నువ్వొక్కదానివే వుంటున్నావా." అన్నాను వాతావరణమంతా చూసి.

"అవును. లేకపోతే మరెవరున్నారు?" అంది.

"అమ్మా వాళ్ళు?" అన్నాను?

"అంతా మనూళ్ళోనే వున్నారు. ముందు కొంచెం ముఖం కడుక్కొని రానీ చిరాగ్గా వుంది. నువ్వు కూడా ముఖం కడుక్కుంటావా?" అంది.

"ముందు నువ్వు కానీ." అన్నాను.

టవల్ తీసుకుని వెళ్ళింది.

అయితే అరుణకింకా పెళ్ళి కాలేదా? తల్లీ అందరూ అక్కడే ఉండగా తనొక్కత్తే ఇక్కడ ఒంటరిగా....అరుణ భవిష్యత్తు గురించి ఆనాటి నా వూహలు గుర్తొచ్చాయి. మేడలు....కార్లు....

"ఏమిటి ఆలోచన? ముందెళ్ళి ముఖం కడుక్కురా." అంది టవల్ అందిస్తూ. జుట్టు కొద్దిగా తడిసి చెంపలకి అతుక్కునుంది.

టవల్ అందుకుని లేచాను.

నేను తిరిగొచ్చాక కాఫీ కాచింది. ఇద్దరం కాఫీ తాగుతూ కూచున్నాం. మాటలేం సాగటం లేదు.ఉన్నట్టుండి తనే "పెళ్ళి చేసుకున్నావా?" అంది.

"ఊఁ" అన్నాను.

"పిల్లలా?" అంది.

"ఇద్దరు." అన్నాను. తనడిగిన విషయాల్ని నేనడగలేకపోతున్నాను.

కాఫీ తాగటం అయిపోయాక నా చేతిలోంచి ఖాళీ కప్పు అందుకుంది. కాలేజీనాటి రోజులు, స్నేహితుల వివరాలు వాటితో ఓ గంటసేపు గడిచిపోయింది. ఎన్నో విషయాలమీదకి సంభాషణ మళ్ళినా వ్యక్తిగత విషయాలు ఇద్దరం పెద్దగా మాట్లాకోలేదు. ఇదివరకటికంటే ఫ్రీగా, డెలిబరేట్ గా మాట్లాడుతోంది అరుణ. భోజనాలవేళ అవటం గమనించి, "ఈ పూటకి ఇక్కడే భోంచేసేయి." అంది.

"అబ్బే ఎందుకు? ఇంటికెళ్ళిపోతాను." అన్నాను.

"నేనెలాగా వంట చేసుకోవాలి. ఏకంగా ఇద్దరికీ చేస్తాను. ఇంట్లో మీ ఆవిడ భోంచెయ్యకుండా ఎదురుచూస్తూ కూచుంటుందా?" అంది.

"అబ్బే అలాంటిదేం లేదు. తనీపాటికి తినేసేవుంటుంది." అన్నాను.

నా ముఖంలో ఏం చదివిందో? లేకపోతే మామూలు ప్రశ్నలాగే అడిగిందో?

"ఏం? హేపీగా లేదా మేరీడ్ లైఫ్." అంది అకస్మాత్తుగా.

ఏం చెప్పాలో వెంటనే తట్టలేదు. అరుణ అడిగిన ప్రశ్నని మరోసారి మననం చేసుకున్నాకగానీ సమాధానం చెప్పలేకపోయాను.

"ప్రత్యేకంగా చెప్పుకోటానికి పెద్ద ఇబ్బందులేం లేవు. అలా అని గొప్ప సంతోషంగా వుందనీ చెప్పలేను. ఏవేవో చిన్న చిన్న ఇబ్బందులు, బొటాబొటిగా సరిపెట్టుకునే జీతం, కేవలం వీటివల్లే జీవితం ఇలా వుందని చెప్పలేను. నా అలవాట్లు, నా ఇష్టాలు వేరు. ఆవిడ అలవాట్లు, ఆవిడ ఇష్టాలు వేరు. అయిందానికీ, కానిదానికి అస్తమానం ఏదో హడావిడి చేస్తుంటుంది. దేనికీ తట్టుకోదు. ఏ చిన్న లోటూ భరించదు. అటువంటి నేచర్ నా కిష్టం వుండదు. అందుకనే రాజీపడి బతుకుతున్నట్టనిపిస్తోంది నాకు." అన్నాను.

నెమ్మదిగా లేచి వెళ్ళి కప్పులు వంటింట్లో పెట్టివచ్చింది.

"అంతే జీవితంలో అనుకున్నవన్నీ జరగవు. కొంతమంది వాటికి తట్టుకుని పైకి ఏమాత్రం తేలకుండా నిబ్బరంగా వుంటారు. కొంతమంది బైటపడతారు." అంది అరుణ.

ఆ మాటలు నా గురించి అందో, తన గురించి అందో నాకర్థం కాలేదు.

"నిజమే. చదువుకునే రోజుల్లో ... గురించి ఎన్నెన్నో అనుకున్నాను. ఏదీ జరగలేదు." అన్నాను. చాలా అప్రయత్నంగా ... శాను.

"ఏమేమనుకున్నావు?" అంది అరుణ నవ్వుతూ.

మొదటినుంచి వున్న బలహీనతే ... తన గురించి నేను అనుకుంటున్నది ... వ్వలేని బలహీనత.

ఒకటికి రెండుసార్లు తిరిగి అడిగి... అతి కష్టంమీద చెప్పాను. కార్లల్లో తి...గుతూ, మేడల్లో వుండే జీవితం అరుణ ...పుతుం దనుకున్న నా ఉద్దేశాల గురించి తనని చూట్టంకోసం కాలేజీకి ముందుగా రావటం గురించి.

అన్నీ విని అరుణేం మాట్లాడలే... నేనూ కావ్సేపేం మాట్లాడలేకపోయాను. మరి కాస్సేపటికి "నా వంట చేస్తాను. ...క్కడే వంటింట్లో కూచుందువుగాని." అం...

అరుణ వంటప్రయత్నం చేస్తుం... గడప దగ్గరగా కుర్చీ లాక్కుని కూచున్నా...

"అయినా మవ్వొక్కదానివి. ...ంటరిగా ఇలా ఎందుకు?" అన్నాను. గొ...తుకలో ఇంకా కొన్ని మాటలు మిగిలిపోయా...

"ఏం ఇప్పుడేం పోయింది." అంది. ఇందాకటిదాకా మాట్లాడిన అరుణ గొంతు వేరు. యీ గొంతు వేరు.

అరుణ వెళ్ళిపోగానే నిన్న సా...ంత్రం రామారావు అన్న మాటలు గుర్తొచ్చాయి. ఎలా చెప్పాలో అర్థం కాలేదు. ...ందుకు పలుగురూ పాలుగు రకాలుగా అను...టానికి అవకాశమివ్వటం?" అన్నాను. న... గొంతు కొంచెం స్థాయి పెరిగిందన్న సంగ... నాకు తెలుస్తూనే వుంది. ఇంకా వివరంగ... అరుణ కేదేదో చెప్పాలనుంది. చాలా చాలా తెలుసు కోవాలనుంది.

"నువ్వు చెప్పేదేమిటో నాకు ...లుసు. ఉన్నించి అమ్మావాళ్ళందర్నీ పిలిపిం...నేగా. ఒకవేళ వాళ్ళందర్నీ పిలిపించి వాళ్ళతో వున్నా, నా గురించి పలుగురూ నానా రకాల... అను కోరని గ్యారంటీ యేమైనా వుందా?' అంది.

ఏం చెప్పాలో అర్థం కాలేదు. ర...రావు అరుణ గురించి అలా అన్నందు... బాధ కలిగింది కాని యీ విషయాలమీదకి ... ఆలో చన పోలేదు.

"అసలు విషయం నేను ...ంటరిగా వుండటం కాదు. ఇంత వయసు వచ్చినా పెళ్ళి చేసుకోకుండా వుండటం. అందరిలాగే నేనూ ఇష్టమున్నా, లేకపోయినా ఎవణ్ణో ఒకణ్ణి అయిదారేళ్ళ క్రితం పెళ్ళి చేసేసుకు నుంటే నా గురించి యీ పుకార్లుండేవి కావు. అలా చెయ్యకుండా, నాకు నచ్చినట్టు, నా కుటుంబంలో అందరూ బాగుపడేటట్టు నేను ప్రవర్తించటమే తప్పయింది." అంది అరుణ.

స్టవ్ వెలుగు తన ముఖంమీద ఎర్రగా పడుతోంది. బాగా ఎక్సయిట్ అవుతున్నట్టు కనపడింది అరుణ. తన మూడ్ మార్చటానికి వేరే ఏదేనా మాట్లాడదామనిపించింది. ఈలోగా తనే మళ్ళీ మొదలెట్టింది.

"కాలేజీ చదువవగానే నాన్నగారు నా పెళ్ళి ప్రయత్నాలు చేశారు. ఉన్నాయిగా? మన వాళ్ల ఎంతో గొప్పగా, గర్వంగా, సంప్రదాయపు ముసుగులో కాపాడుకొస్తున్న ఆచారాలు నా పెళ్ళి ఖర్చులకి వున్న మా ఒక్క పెంకు టిల్లు అమ్మేస్తానన్నారు నాన్నగారు. అందరి ఆడపిల్లల్లాగే నా మనసులోనూ ఆ రోజుల్లో ఎన్నో ఆశలుండేవి. నా ఆశలకి, అభిరుచులకి తగిన సంబంధం యేదీ రాలేదు. మా పెంకు టిల్లు ఖరీదుకి తగిన సంబంధాలే వచ్చాయి.

ఆడపిల్ల పెళ్ళికి నాన్నగారు ఇల్లు అమ్మేయ టానికి సిద్ధపడినా మనసులో ఆయనకి జంకు గానే వుంది. నేనొక్కదాన్నే కాదు. ఇంకా పిల్లలున్నారు. ఆయన రిటైరై పోయే రోజులు. అన్నీ ఆలోచిస్తే నా పెళ్ళి యే రకంగానూ నాకు ఉత్సాహం ఇవ్వలేదు. అందుకని నా అంతగా నేనే చాలా సంబంధాలకి ఇష్టపడ లేదు. ఈ నాడు నేను ఇలా ఉద్యోగం చెయ్యటంవల్లే మా ఇల్లు ఓ దారికొచ్చింది. నాన్నగారు పోయినా నిలదొక్కుకోగలిగాం. మొన్ననే పెద్ద తమ్ముడు కాలేజీలో చేరాడు. ఈ యేటితో చెల్లాయి గ్రాడ్యుయేషన్ అయి పోతుంది." అంది. తను చేసింది మంచిదన్న విశ్వాసం అరుణ గొంతులో వుంది.

"నాకు ఇవన్నీ తెలియవు. నిన్న నాతో వున్న నా కొలీగ్ ఏదో అంటే..." అన్నాను.

"ఛ....నువ్వన్నావని కాదు. అలా అను కునేవాడివయితే నా ఎదురుగా అనవు. ఎవరే మనుకున్నా నేనేం కేర్ చెయ్యననుకో. కాని, ఎందుకు చాలా మంది ఒకేలా ఆలోచిస్తారా అనిపిస్తుంది. పుణ్యకాలపు పతివ్రతల్లా యే మగాడితో మాట్లాడకుండా, ఎవర్నీ నా ఇంటికి రానీయకుండా వుంటున్నాననటంలేదు. నాకూ లైఫ్ కావాలి. నాకూ అస్తమానం ఎవరో వొకరు సాయంగా వుంటే బావుణ్ణనిపిస్తుంది. ఆప్యాయంగా నా అభిరుచుల్ని, ఆనందాల్ని, బాధల్ని ఎవరితోనేనా పంచుకుంటే బావుణ్ణని పిస్తుంది. అమ్మావాళ్ళందర్నీ పిలిపించుకో వచ్చు. కానీ దానిలో కొత్త రకం ఇబ్బందులు. నీకు తెలియందేముంది? సిటీ లైఫ్‌లో అరుగు రున్న కుటుంబం గడవాలంటే డర్టీ ఎకన మిక్స్...." అంది అరుణ నెమ్మదిగా నవ్వుతూ. అనుకోకుండా అరుణ కళ్ళవేపు చూశాను. ఆ నాడు నాగమల్లి పూలవేపు ఆర్ద్రంగా చూసిన ఆ కళ్ళు కొద్దిగా చెమరు స్తున్నాయి.

ఇద్దరం ఎదురెదురుగా కూచుని భోజనాలు చేశాం. భోజనాలు చేస్తుండగానే అడిగాను. "ఎన్నాళ్ళిలా ఒంటరిగా వుంటావు?" అని.

"ఏమో?" అంది అరుణ, అని "ఇదివర కైతే నన్నొక్కదాన్నే. ఇప్పుడు నాతోపాటు నా గతాన్ని, పెరిగిన నా వయసుని, నా మీది పుకార్లని, అన్నిటినీ స్వీకరించే మనిషి దొర కాలిగా?" అంది.

భోజనాలయిన ఓ గంటకి నే తిరిగి వచ్చే స్తుంటే....

"వీలున్నప్పుడల్లా తరచుగా వస్తూండు, ఎవరెవరో ఏవేవో అంటారని మానెయ్యకు." అంది వీధి గేటువరకూ వచ్చిన అరుణ.

అలా అన్న అరుణ గొంతులోని ఒంటరి తనపు బాధను గుర్తించగలిగాను. తనంతగా తాను కోరి తెచ్చుకున్నది కాదు అరుణ ఒంటరి తనం. తరతరాలుగా వొస్తున్న కొన్ని దరిద్రపు ఆచారాలు, ఆర్థిక పరిస్థితులు కలగలిసి బల వంతంగా అంటగట్టిన దౌర్భాగ్యం.

ఆ తర్వాత ఆరు నెలలు పట్టలేదు మా ఇద్దరి గురించి అనేక రకాల పుకార్లు ప్రచారం లోకి రావటానికి.